పాపయ్య కుంట డ్రైనేజ్ సమస్యను పరిష్కరించండి...

: ప్రజానాయకుడు ఆకుల సతీష్

కుత్బుల్లాపూర్, జులై 24,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వేనెంబర్ 105 నిజాంపేట్ లో ఉన్న పాపయ్య కుంట 8.3 ఎకరాల్లో విస్తరించుండగా దాదాపు 3 ఎకరాలను పార్కు చేయగా మిగిలిన ఐదు ఎకరాలు చెరువులో 2021 వరకు ఎలాంటి మురికి నీరు కలిసే అవకాశం లేకుండా మంచినీటి చెరువుగా ఉండేది. కానీ 2021లో ఎస్ ఎన్ డి పి పనులంటూ తురుకచెరువు 43 ఎకరాల్లో విస్తరించి ఉన్న చెరువులో కొచ్చే వర్షపు నీరు డ్రైనేజ్ వాటర్ ఇంతకుముందు ఇరిగేషన్ నాల ప్రకారం రాజధాని స్కూల్ మీదుగా బండారు లేఔట్, రెడ్డి అవెన్యూ నుంచి సిరి బాలాజీ కి వెళ్ళేది, కానీ ఎస్ ఎన్ డి పి లో భాగంగా 4 ఎకరాల తురక చెరువు నీళ్లన్నీ ఐదు ఎకరాల పాపాయి కుంటలో కలపడం అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, అధికారులు కుట్ర చేసి డ్రైనేజ్, వర్షపు నీరు కుంటలోకి తీసుకొచ్చి కలపడం కాకుండా పాపయ్య కుంట నుండి సిరి బాలాజీకి పైప్ లైన్ గాని ఎస్ ఎన్ డి పి పని గాని చేయకపోవడం వల్ల వర్షం పడిన ప్రతిసారి పాపయ్యా కుంట నుండి సిరి బాలాజీ దాకా రోడ్డుపై నీళ్లు మోకాలు లోతు ప్రవహించి ప్రతిసారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కరించడం లేదని, కార్పొరేషన్ మొత్తంలో ఎస్ ఎన్ డి పి 93 కోట్లతో చేసిన పనుల్లో2.20 కోట్ల వ్యయంతో పాపాయి కుంట నుండి సిరి బాలాజీ దాకా పనులు ఆమోదించిన ఇప్పటివరకు కనీసం పని ప్రారంభించలేదని అన్నారు. నిధులు కేటాయించిన పని చేయకుండా నిధులు ఎక్కడికి వెళ్లాయని ఆకుల సతీష్ ప్రశ్నించాడు? తక్షణమే పాపయ్య కుంటలోకి తురుకచెరువు నుండి నీళ్లు రాకుండా రాజధాని స్కూల్ మీదుగా రెడ్డి అవెన్యూ వద్ద ఎస్ ఎన్ డి పి లో కలపాలని డిమాండ్ చేశారు. పాపయ్య కుంటలోకి మురికి నీరు రాకుండా చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేసారు. ఒకవేళ సమస్యను పరిష్కరించకుంటే ఎస్ ఎన్ డి పి నుంచి పాపాయి కుంటలకు వచ్చే నీటిని బంద్ చేస్తామని హెచ్చరించారు.

కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జిఎంఆర్..

అగర్వాల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడికి 55 లక్షల రూపాయల నష్టపరిహారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

- యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం..

- ప్రతి పరిశ్రమ భద్రత ప్రమాణాలు పాటించాలి..

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ జూలై 24(వుదయం ప్రతినిధి): కార్మిక రంగం నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కార్మిక రంగానికి అండగా నిలుస్తూ వారి కష్టనష్టాల్లో ముందుంటున్నారు.తాజాగా..బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) పటాన్చెరు డివిజన్ పరిధిలోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో గత 12 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ యాజమాన్యాన్ని సంప్రదించగా.. నామమాత్రపు నష్టపరిహారం చెల్లిస్తామని సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని స్థానిక కార్మిక నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కంపెనీ ఎండి అమిత్ అగర్వాల్ తో చర్చించారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 55 లక్షల రూపాయలతో పాటు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం లక్ష రూపాయలు అందించేలా యాజమాన్యాన్ని ఒప్పించారు. అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు. రెండు రోజుల్లో నష్టపరిహారానికి సంబంధించిన పూర్తి డబ్బులు అందిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో పనిచేస్తున్న క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిమిషాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, ఉత్తర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగు వివిధ ఉద్యాన పంటలు పథకాలపై అవగాహన...

జగిత్యాల జూలై 23 (వుదయం ప్రతినిధి) ఉద్యాన శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని బి బి రాజుపల్లి గ్రామంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు వివిధ ఉద్యాన పంటలు పథకాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన కార్యాలయం నుండి జిల్లాకు వర్యవేక్షక అధికారిగా నియమింపబడిన డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ విచ్చేసి మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు మొక్కలను 90శాతం సబ్సిడీ పై 20 రూపాయలకే ఇస్తున్నామని డ్రిప్ పై 80 శాతం నుండి 100 శాతం సబ్సిడీ అందిస్తున్నామని ప్రతి ఎకరానికి సంవత్సరానికి 4200 రూపాయలు చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని జిల్లాలో ఇప్పటి వరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు వడగళ్ళ వానల వల్ల నష్టం ఉండదని కోతుల బెడద ఉండదని 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు అనంతరం జిల్లా ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగులో ఉన్నాయని బుగ్గారం మండలంలోని యశ్వంతరావు పేట గ్రామంలో సెప్టెంబర్ 4 న ఫ్యాక్టరీ శంకస్థాపన చేస్తున్నారని తెలిపారు ఆయిల్ పామ్ లో అరటి బొప్పాయి వక్క కోకో వంటి అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు అనంతరం ఉద్యాన అధికారి కే స్వాతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తో పాటు మామిడి అరటి బొప్పాయి జామ డ్రాగన్ ఫ్రూట్ నిమ్మ వంటి పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీ అందిస్తున్నామని ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్ ఉద్యాన అధికారి స్వాతి ఏఈఓ వంశీ లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్ క్షేత్ర సిబ్బంది డ్రిప్ కంపెనీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

దమ్మపేట జూలై 24(వుదయం ప్రతినిధి): కొత్తగూడెం లీగల్:: హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో గండుగులపల్లికి చెందిన వట్టి నాగేశ్వరరావు తన ఏకైక కుమార్తె వెంకటలక్ష్మి ఏ సుధా ను మంగపేట మండలం, తిమ్మంపేట కు చెందిన బత్తుల సాంబయ్య కుమారుడగు శ్రీనివాస్ ఏ శ్రీనుకు (ప్రస్తుత నివాసము సుందరయ్య నగర్ మణుగూరు)ఇచ్చి 16 సంవత్సరాల క్రితం కట్న కానుక లిచ్చి వివాహం జరిపించినారని ప్రస్తుతం వారికి ఒక కుమారుడు బత్తుల కార్తీక్ 15 సం! ఉన్నాడని తన కూతురు వివాహం జరిగిన రెండు సంవత్సరంల నుండి బత్తుల శ్రీనివాసు అతని అక్క కుక్కునూరి సావిత్రి ఇద్దరు కలిసి పెళ్ళపుడు ఇచ్చిన రెండు ఎకరాల భూమిని అమ్మి డబ్బులు తేవాలని తన కూతురు వెంకటలక్ష్మి పై గొడవ పడి తిట్టి కొట్టి చిత్రహింసలు పెట్టే వారని వారు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక చాలా సార్లు తన ఇంటికి వచ్చి చెప్పగా సర్ది చెప్పి పంపించే వాడానీ ఒకసారి వెంకట్ లక్ష్మిని కొట్టి చేయి విరగొట్టి ఇంటికి పంపించగా దమ్మపేట పోలీస్ స్టేషన్లో బత్తుల శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత , మంచిగా చూసుకుంటామని కాపురానికి తీసుకెళ్లాడు అతని ప్రవర్తన లో మార్పు రాలేదు. జూలాయగా తిరుగుతూ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని అనుమానించి ఇంటికి పంపించేవాడు .అప్పుడు తన కూతురు తన మనవడు కార్తీక్ 8 నెలలు తన ఇంటి వద్ద ఉన్నారూ. తర్వాత శ్రీనివాసు పెద్ద మనుషుల తరపున వారి పెద్ద శ్రీనివాసు పెద్ద మనుషులు తుమ్మల శేషు, ఎర్ర వసంతం, భట్టుల కుమార్ , హనుమంతరావు ల సమక్షంలో మంచిగా చూసుకుంటానని చెప్పి కాపురానికి తీసుకెళ్లాడు. కొద్దిరోజులు మంచిగానే ఉండి తన అల్లుడగు శ్రీనివాస్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని తన కూతురు వెంకటలక్ష్మి అనుమానించి వేధించేవాడు. తన కూతుర్ని వదిలించుకోవాలని 2020 సెప్టెంబర్ 10 న గొడవపడి నిన్ను చంపితే గాని నేను ప్రశాంతంగా ఉండలేను అని తన మనవడు కార్తీక్ ముందే గొడవ పడినాడు. అదే తెల్లవారి 11 సెప్టెంబర్ 2020 తెల్లవారుజామున 5:30 కు తన కూతుర్ని చంపాలని ఉద్దేశ్యంతో ఇంటిలోని పొడవైన కత్తితో గొంతు పై రెండు మూడు సార్లు మెడపై కొట్టగా తన కూతురు మంచంపైనే రక్తమడుగులో చనిపోయి ఉన్నదని చుట్టుపక్కల వారు తన మనవడు కార్తీక్ ఫోన్ చేయగా మణుగూరు పోలీసు వారికి 1) బత్తుల శ్రీనివాస్ 2) కుక్కు నూరు సరితలపై ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం . ఏ.షకూర్ కేసు నమోదు చేసుకొనగా ఆర్. భాను ప్రకాష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు అనంతరం 1) బత్తుల శ్రీనివాస్ 2) కుక్కు నూరు సరితలపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించిన అనంతరం, ఇరుపక్షాల వాదం వాదనలు విని ఈరోజు బత్తుల శ్రీనివాస్ ఏ శీను పై నే రుజువు కాగా, 498(%ూ%) ప్రకారము మూడు సంవత్సరములు కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా మరియు, 302 భారత శిక్షాస్మృతి ప్రకారము జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలెనని పేర్కొన్నారు. కుక్కునూరు సరితను నిర్దోషిగా విడుదల చేశారు. ప్రాసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్, లైజన్ ఆఫీసర్ ఏన్. వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి. అశోక్ లు సహకరించారు.

గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి...

సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి...

బీర్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ...

జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

జగిత్యాల జూలై 23 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ గురువారం ఆకస్మికంగా బీర్పూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న నమోదైన కేసుల వివారలు స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు బ్లూ కోల్ట్ పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలన్నారు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ ప్రజలకు చట్టాల మీద డయల్100 షీ టీమ్స్ సైబర్ నేరాలు ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది అధికారులందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలన్నారు వర్షాల ప్రభావం వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు ఈకార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు ఎస్ఐ రాజు సిబ్బంది పాల్గొన్నారు

ప్రతిపక్షంలో మాట ఇచ్చారు... ప్రజా ప్రభుత్వం వచ్చాక నెరవేరుస్తున్నారు...

కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం కలికోట గ్రామ శివారులో గల సూరమ్మ చెరువు ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల నిర్మాణానికి అవసరమైన పది కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి కొన్న ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ల చిత్రపటాలకు గురువారం కథలాపూర్ మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 37 సార్లు సూరమ్మ ప్రాజెక్టు వద్ద నిరసన కార్యక్రమాలు వంటావార్పు కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించామని అప్పటి భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సూరమ్మ ప్రాజెక్టు గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో అప్పుడు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ సూరమ్మ ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని ఇచ్చిన మాట తప్పకుండా ప్రస్తుతం నిధులు మంజూరు చేస్తున్నారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి పాలాభిషేక కార్యక్రమంలో రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ నారాయణరెడ్డి రాష్ట్ర పిషర్మెన్ కార్యదర్శి కన్నడ గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేగ్యారపు శ్రీహరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ మండల కార్యవర్గ సభ్యులు జవ్వాజి రవి లింగారావు ఎండి ఆఫీస్ న్యావనంది శేఖర్ నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా నియోజకవర్గ కన్వీనర్ ఆకుల సంతోష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ అంగ మహేష్ నర్సారెడ్డి ఎండి మొయిద్దీన్ ముదాం శేఖర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పేకాట స్థావరం పై దాడి చేసిన కోదాడ రూరల్ పోలీస్ లు

కోదాడ రూరల్ జూలై 24(వుదయం)

కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారు లో గల అశోక్ లేల్యాండ్ షోరూం వెనుకాల గల ఖాళీ ప్రదేశం లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పేకాట స్థావరం పై దాడి చేసి ఇద్దరు వ్యక్తులు మాదంశెట్టి సత్యనారాయణ, లెక్కల నరసింహారావు లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.5450 నగదు రెండు చరవాణిలు ,ఒక మోటార్ సైకిల్, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సి హెచ్ గోపాల్ రెడ్డి తెలిపారు.

కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ...

కుత్బుల్లాపూర్, జులై 24,(వుదయం ప్రతినిధి),ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుష్పగుచ్చం అందజేసి వారికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కె టీ అర్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు వారి కార్యాలయంలో కెటీఅర్ కిట్లును తల్లి బిడ్డలకు పంపిణీ చేసారు. గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ద్వారా నిరుపేద విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నగదు ప్రోత్సాహకం అందజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మర్లపాడులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

సత్తుపల్లి జూలై 24 (వుదయం ప్రతినిధి)వేంసూర్ మండల పరిధిలోని మర్లపాడులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ పుట్టినరోజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు.లాంగ్ లీవ్ కేటీఆర్ అంటూ..పెద్ద ఎత్తున నినాదాలు చేసిన పార్టీ నాయకులు కార్యకర్తలు.

కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మందపాటి మహేశ్వర్ రెడ్డి దొడ్డ వెంకట కృష్ణారెడ్డి పుచ్చకాయల శంకర్ రెడ్డి గాదె శ్రీనివాసరావు యర్ర రమేష్ మారోజు సురేష్ రహీం తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే...

సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

మెట్ పల్లి జులై 24 (వుదయం విలేఖరి) వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు గురువారం మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం (కళా నగర్)లో వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టంపై అవగాహన సమావేశంను నిర్వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురి చేస్తున్న వారికి నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో ఉందన్నారు మెట్ పల్లి డివిజన్లో వృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్ కు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపి అభినందించారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జల బుచ్చిరెడ్డి కార్యదర్శి సొడాల కమలాకర్ కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు ఉపాధ్యక్షులు మద్దెల స్వామి కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ మెట్ పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలాల సీనియర్ సిటీజన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

జన్నారం, జూలై 24(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, వ్యవసాయ అధికారి సంగీత తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారు టాస్క్ఫోర్స్గా ఏర్పడి యూరియా దుకాణాలను తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో ఎరువుల నిల్వలను రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యమైన ఎరువులను మాత్రమే రైతులకు అమ్మాలని స్పష్టం చేశారు.అలాగే రైతులకు తప్పకుండా రసీదులను కూడా ఇవ్వాలన్నారు.

మహిళలకు సాధికారత కల్పించడానికి అన్ని జీవనోపాధి అంశాలలో బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమం...

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

జగిత్యాల నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల జూలై 23 (వుదయం ప్రతినిధి) మహిళలకు సాధికారత కల్పించడానికి అన్ని జీవనోపాధి అంశాలలో వారిని బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమంను ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు గురువారం జిల్లాలో మున్సిపల్ పార్క్ ఎదురుగా ఆనంద్ భవన్ టౌన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ మాఫీ కింద 2 వేల 670 స్వశక్తి సంఘాలకు 3 కోట్ల 11 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు వడ్డీ లేని రుణాల కింద 123 సంఘాలకు 17 కోట్ల రూపాయలను స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 25 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 17 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు పాడి పశువుల పెంపకం ఇందిరా శక్తి క్యాంటీన్ ఆర్టిసి కు అద్దె బస్సులు పాఠశాలలకు ఏక రూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు ఆర్టిసి కి పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామన్నారు మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని తెలిపారు మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు అందిస్తున్నామన్నారు మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందన్నారు అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగింది 138 ప్రభుత్వ స్కూళ్ళలో 2 కోట్ల 53 లక్షల నిధులతో మరమ్మతులు చేయించడం జరిగింది జగిత్యాల నియోజకవర్గం కు 3 కొత్త బస్సులు బీర్ పూర్ సారంగాపూర్ రాయికల్ కు మంజూరు అయినట్లు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా లోన్ బీమా కల్పించామని ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందన్నారు ఏకరూప దుస్తులు కుట్టడం ద్వారా జిల్లాలో 134 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని దీని ద్వారా వీరు 7 లక్షల 94 వేల రూపాయల ఆదాయం పొందినట్లు తెలిపారు జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు పెట్టామన్నారు జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద వెయ్యి మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని అదే విధంగా జగిత్యాల మండలం చలిగల్ గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్ సంబంధిత అధికారులు మండల సమాఖ్య సభ్యులు ఏపిఎం లు మహిళలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల...

మెట్ పల్లి జూలై 23 (వుదయం విలేఖరి) భారతీయ జనతా పార్టీ మెట్పల్లి మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి అధ్యక్షతన మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు స్థానిక సంస్థలు ఎన్నికల జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాస్ లు విచ్చేసి మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కృషి వలన ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్న మైనటువంటి పసుపు బోర్డు ఏర్పాటు ప్రత్యేకంగా కోరుట్ల నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటు ద్వారా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను నాయకులుగా తయారు చేసేందుకు నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ దృఢ నిత్యంతో ఉన్నారని ఎంపీటీసీ లు జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకోవాలని దిశ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ్ మండల ఇంచార్జ్ నరేందర్ రెడ్డి మండల ప్రబారి రుద్ర శ్రీనివాస్ బీజేపీ సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్ బత్తిని శంకర్ గౌడ్ మారంపల్లి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శిలు జంగిటి శ్రీధర్ మారు జనార్దన్ రెడ్డి మండల నాయకులు ఏలేటి శ్రీనివాస్ పీసు రాజేందర్ నరసింహారెడ్డి చిలువేరి మల్లేష్ చింతకుంట దేవేందర్ గజవేని మహేష్ పులి సంజీవ్ పిప్పర గోపాల్ మహేష్ శక్తి కేంద్ర ఇన్చార్జీలు బూతు అధ్యక్షులు బిజెపి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వంపై కోర్టు ధిక్కరణ పిటిషన్

ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు

గవినోళ్ల శ్రీనివాస్ కు లేఖ రాసిన ప్రభుత్వం

నారాయణపేట టౌన్ జూలై 24(వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారులకు అందని ద్రాక్షగానే మారిందని సామాజిక కార్యకర్త గవినోళ్ళ శ్రీనివాస్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై హైకోర్టులో పిల్ వేసినట్లు ఆయన తెలిపారు. తాత్కాలిక చీఫ్ జస్టిస్ సుజోయ్,జస్టిస్ రేణుక యారా డివిజన్ బెంచ్ కి ఈ కేసును వేసినట్లు ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద మున్సిపాలిటీ లలో ఉన్న కూలీలకు కూడా వర్తింప చేయాలనిగ్రామీణ ప్రాంతాల్లోని రైతు కూలీలతో సమానంగా పట్టణాల్లోని రైతు కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించాలన్నారు. గ్రామాల్లో భూమిలేని రైతు కూలీలకు ఏటా రూ .12 వేలు చెల్లించేలా ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో పథకాన్ని రూపొందించింది.దీనిని గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకే వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని , పట్టణాలు , మున్సిపాలిటీల్లోని రైతు కూలీలకు అమలు చేయకపోవడం అన్యాయమన్నారు.హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం పాటించకపోవడంతో గవినోళ్ల శ్రీనివాస్ మళ్ళీ హైకోర్టు ను ఆశ్రయించినట్లు తెలిపారు. గవినోళ్ల శ్రీనివాస్ కు తెలంగాణ ప్రభుత్వం అడ్వైజరి కమిటీ నిర్ణయం తీసుకున్నాక ఆలోచన చేస్తాం అంటూ ఇటీవల లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. గురువారం హైకోర్టు ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మున్సిపాలిటీ లలో ఉన్న కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని ప్రభుత్వంకు హైకోర్టు ఆదేశం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రంలోని 129 మున్సిపాలిటీల్లో 8 లక్షల మందికి పైగా కూలీలు ఉన్నారని వివరించారు . రైతు కూలీలందరినీ ఒకేలా చూసేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు ఇవ్వాల్సిన రూ. 12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బకాయి డబ్బులను ప్రతికూలి అకౌంట్‌లో జమ చేయాలని, గ్రామ సభలు నిర్వహించి వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు ఎకరాల లోపు భూమి కలిగిన సన్నా, చిన్న కారు రైతులు ఏడాది పొడుగునా వ్యవసాయ కూలీగానే బతుకుతున్నారని, వీరందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అన్ని రకాల జబ్బులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. వ్యవసాయ రంగంలో 60 శాతం వ్యవసాయ పనులన్నీ కూలీల మీదనే ఆధారపడి నడుస్తున్నాయని, తెలంగాణలో 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు బ్రతకడానికి నెలకు కనీసం రూ. 26 వేల నుండి రూ. 29 వేలు అవసరం అవుతున్నాయని దీని ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు సమగ్రమైన చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు.

సాయిమందిరం లో ప్రత్యేక పూజలు.

కోదాడ రూరల్ జూలై 24(వుదయం)
తెలంగాణ బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం సాయిబాబా మందిరం లో మాజీ యం పి పి చింతా కవిత రాధారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాబా మందిరం లో భారీ కేక్ కట్ చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కె టి ఆర్ ముందున్న లక్ష్యమని బాబా ఆశీస్సులతో రామన్న రానున్న కాలంలో రాజకీయాలలో ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా, ఎరువులు కావాల్సినంత అందుబాటులో ఉన్నాయి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జూలై 24(వుదయం) జిల్లాలో యూరియా 10,000 మెట్రిక్ టన్నుల అందుబాటులో ఉందని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అరికట్టడంలో, విత్తనాలు సేకరించి నాణ్యత పరిశీలించటంలో వ్యవసాయ అధికారులు బాగా పని చేసారని కలెక్టర్ అభినందించారు. రైతు భరోసా ద్వారా రైతులకి ముందస్తుగా విజయవంతంగా పెట్టుబడి అందించామని రైతులకి వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో వర్షాలు, సీజనల్ వ్యాధులు, ఎరువుల లభ్యతపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతు వేదికలకి పరిమితం కాకుండా క్షేత్ర స్థాయి లో పరిశీలించి వాతావరణ మార్పులకి అనుగుణంగా పంటలకి పలు సూచనలు చేసారని అవసరం ఉన్న చోట శాస్త్రవేత్తలను తీసుకొచ్చి సమస్యలు పరుష్కరించాలని తెలిపారు. ఫర్టిలైజర్ దుకాణాలు నిరంతరం తనిఖీ లు చేసి ప్రతి రోజు మండల వారీగా స్టాక్ లభ్యత తెలియజేయాలనీ సూచించారు.ప్రతి రోజు జిల్లాలో యూరియా లభ్యత తెలియజేయాలనీ, ప్రతి దుకాణం లో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి స్టాక్ రైతులకి కనపడేలా ప్రదర్శించాలని అన్నారు. యూరియా ఎక్కువ ధర కి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎరువుల కొరత ఏర్పడితే కంట్రోల్ రూమ్ నెంబర్ 8977741771 కి కాల్ చేసి తమ సమస్య తెలియజేయవచ్చు అని తెలిపారు.వన మహోత్సవం లో వ్యవసాయ శాఖ కి ఇచ్చిన 3 లక్షల లక్ష్యాన్నీ అధిగామించేలా మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం ఉద్యాన దర్శిని పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఉద్యాన వన అధికారి నాగయ్య, ఏ డి ఏ లు, ఏ ఓ లు, ఏఈ ఓ లు, ఎం హెచ్ ఓ లు, హెచ్ ఈ ఓ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

జన్నారం, జూలై 24(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన మేకల భాగ్య ఇల్లు అకాల వర్షానికి కూలిపోయింది.కాగా ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య ఆర్థిక సహాయం అందించారు.అయన మాట్లాడుతూ రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు పెట్టిస్తామని భరోసా ఇచ్చి ఒక బియ్యం బస్తా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య,పంచాయతీ సెక్రెటరీ,గోపిచంద్ నాయక్, కిష్టాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్, ఉపాధ్యక్షులు వాసాల భాస్కర్,జనరల్ సెక్రెటరీ మూగల సుధాకర్, జాయింట్ సెక్రెటరీ రేణిగుంట బాపూరావు, కోశాధికారి బండారి వినయ సాగర్,నాయకులు గంగారపు మల్లేష్,చిందం లచ్చన్న,మేకల కొమురయ్య, కొప్పుల రాము,మూగల పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

జన్నారం, జూలై 24(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మడావి జలపతి(50) అనారోగ్యంతో మృతి చెందాడు.కాగా జలపతి ఇందనపల్లి గ్రామంలోని ఒక హోటల్లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఆరోగ్యం బాగా లేకపోవడంతో బుధవారం రోజున జగిత్యాల లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని అతని తమ్ముడు మడావి జంగు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష పేర్కొన్నారు.

ఘనంగా తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ లో సంబరాలు

పెద్దపల్లి జిల్లా ,జూలై 24(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర లో టిఆర్ఎస్ శ్రేణులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వల్లె ప్రజలతో మమేకమవుతూ గ్రామ పరిధిలో శుభ్రతా కార్యక్రమాలు, మొక్కలు నాటడం, రక్తదాన శిబిరం నిర్వహించడం, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం వంటి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.తారక రామారావు నాయకత్వం ప్రజలకు అందుబాటులో ఉండే అభివృద్ధి నమూనా అని, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు, యువజన సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు సైతం పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నేటి బందుకు సహకరించాలి సామాజిక కార్యకర్త భూమాచారి

జన్నారం, జూలై 24(వుదయం విలేకరి) శుక్రవారం రోజున జన్నారం మండల బందుకు వ్యాపారులు, నాయకులు, సహకరించాలని సామాజిక కార్యకర్త భూమాచారి కోరారు.ఈ సందర్భంగా గురువారం రోజున ఆయన మాట్లాడుతూ జన్నారం మండల మీదుగా భారీ వాహనాలను అటవీ ఆంక్షల పేరుతో నిషేధించడంతో మండల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అటవీ ఆంక్షలు సడలించి జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను అనుమతించాలని కోరుతూ నేడు చేపట్టిన బందుకు మండలంలోని యువకులు, నాయకులు, వ్యాపారస్తులు, ప్రజలందరు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కాగా భూమాచారి మండల కేంద్రంలో చేస్తున్న రిలే నిరాహార గురువారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది.

యం ఈ ఓ సలీం షరీఫ్ ను అభినందించిన విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ

కోదాడ టౌన్ జూలై 24(వుదయం) కోదాడ మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ ను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితారానా అభినందించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గురువారం జరిగిన జిల్లాల రివ్యూ సమావేశం లో సూర్యాపేట జిల్లాలోనే బడిబాట కార్యక్రమం ద్వారా అత్యధిక ఎన్రోల్మెంట్ లో సాధించిన సందర్భంగా ఆమె సలీం షరీఫ్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సలీం షరీఫ్ ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

భద్రాచలంలో సందడి చేసిన పవన్ కళ్యాణ్ అభిమానులు

భద్రాచలం, జూలై 24(వుదయం ప్రతినిధి): పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ ప్రీమియర్ షో సందర్భంగా భద్రాచలంలోని ఓ థియేటర్ వద్ద అభిమానులు సందడి చేశారు.

థియేటర్ ఎదుట ఫ్లెక్సీలకు పాలాభిషేకం, హారతి, బాణసంచా కాల్చుతూ తీన్మార్ స్టెప్పులేశారు. ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డు సృష్టిస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

15వ వార్డులో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన నాయకులు

మహబూబాబాద్, జూలై 24(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డ్ లో వార్డ్ నాయకులు సంపంగి రామ చంద్రు, గుగులోత్ వెంకన్న నాయక్, చెన్నూరు విజయలక్ష్మిలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం చేపట్టారు. లబ్దిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డుల అందచేశారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

లక్షెట్టిపేట, జూలై 24 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక విశ్రాంతిభవన ఆవరణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ గౌడ్, మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, పట్టణ అధ్యక్షులు పాదం శ్రీనివాస్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు అంకతి గంగాధర్, మెట్టు రాజు, మైనార్టీ నాయకులు షేక్ చాంద్, అన్వర్ ఖాన్, షాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేత

జయశంకర్ భూపాలపల్లి జులై 24(వుదయం ప్రతినిధి)
ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని గురువారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు డిటిఎఫ్ మహాదేవపూర్ మండల కమిటీ అధ్యక్షుడు మడక మధు ఆధ్వర్యంలో సత్వరమే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నాయబ్ తాసిల్దార్ కృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులను ఉద్దేశించి డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలైన అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్లు తక్షణమే విడుదల చేయాలని,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే విడుదల చేయాలని, 30 అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఈ వీరేశం, పి సమ్మయ్య, సాంబయ్య, ఆంజనేయులు,శ్రీనివాస్, లీలారాణి, ప్రసూన, రమేష్, దీపిక, తోపాటు దాదాపు 50 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

జయశంకర్ భూపాలపల్లి జులై 24(వుదయం ప్రతినిధి)
మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసినట్లు బి ఆర్ ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పేట రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు జన్మదిన సందర్భంగా ఆస్పత్రి రోగులకు పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు అదే కాక విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు ముందు మాజీ మంత్రి కె టి ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర0లో బిఆరెస్ పార్టీ అధికారంలకి వచ్చి రామన్న ఎన్నో పదవులు అధిరోహించాలని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలనీ కోరుకుంటూ మరొక్క సారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నని అన్నారు.

పెరుగుతున్న పాకాల నీటిమట్టం.

22.5 ఇంచులకు చేరిన పాకాల నీటిమట్టం.



ఖానాపురం జూలై 24 వుదయం ప్రతినిధి.ప్రపంచంలోనె కాలుష్య రైత సరస్సులో పేరు ప్రఖ్యాతులుగా గాయించిన పాకాల సరస్సులోకి గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు 22.5 ఇంచులకు చేరినట్లు ఇరిగేషన్ డిఈ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాకాల సరస్సులోకి నీరు వస్తున్నట్లు తెలుపుతూ, వర్షాలు పడకముందు పాకాల సరస్సులో 16 పీట్ల 2 ఇంచుల నీరు సరస్సులో నిలువ ఉన్నాయని కురుస్తున్న వర్షాలకు 22.5 ఇంచులకు చేరినట్లు డిఈ తెలిపారు. పాకాల సరస్సులోకి నీరు చేరడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వాలి

ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ, జూలై 24(వుదయం జిల్లా ప్రతినిధి) : బీసీ రిజర్వేషన్ బిల్లుకు దేశవ్యాప్తంగా మద్దతును సమీకరించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీలో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో, ఇండియా కూటమి మిత్రపక్షాల ఎంపీల మద్దతును పొందేందుకు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ముందు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలతో పాటు తెలంగాణ ఎంపీల బృందంతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ సమాజానికి న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లుపై పార్లమెంటులో సహకారం అందించాలని వారు కేంద్ర నేతలను విజ్ఞప్తి చేశారు.

ధర్మపురి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ శ్రేణులు

ధర్మపురి జులై 24(వుదయం విలేకరి):బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా తెరాస నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించా రు.ఈ సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ అధ్వర్యంలో నంది చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి. సత్తెమ్మ,మాజీ ఏఎంసి చైర్మన్ అయ్యోరి.రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజేష్,బీఆర్ఎస్ నాయకులు చిలువేరి. శ్యామసుందర్,ఎండి. అసిఫ్, చుక్క.రవి, ఎస్డి.యునుస్,సంగి.శేఖర్,అయ్యోరి.వేణు, వేముల నరేష్, ఆనంతుల.లక్ష్మణ్, బండారి. రంజిత్,మామిడి. రమేష్, భీమ్ రాజ్, కల్లెపు. రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బి.ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు జన్మదిన వేడుకలు.

భూపాలపల్లి జూలై 24(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు, జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంలో భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కేటీఆర్ అభిమానులు పాల్గొని అందరి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది, స్కూల్ పిల్లలకు, మరియు బస్టాండ్ ఆవరణలో ప్రజలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంలో టేకుమట్ల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది, మరియు తెలంగాణలో ఐటి రంగంలో ముఖ్యంగా పట్టణాభివృద్ధి రంగంలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించి, పట్టణంలోని ప్రజలకు మెరుగైన జీవనానికి కృషి చేయడం జరిగిందని మరియు దాదాపు వేలాది నిరుద్యోగులకు ఐటీ రంగంలో ఉద్యోగాలు దక్కడం లో ఎంతో కృషి చేయడం జరిగిందని అని అన్నారు,
టేకుమట్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి మాజీ ఎంపిటిసిలు ఆది రఘు పోతనవెన ఐలయ్య, బందేల నరేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ సర్పంచులు బిలకంటి ఉ మేందర్రావు, ఉద్దామరి మహేష్ యాదవ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, నల్లబెల్లి రవీందర్, మమ్మద్ అప్జల్ మారం లింగారెడ్డి, గువ్వాడి లక్ష్మణ్, దొడ్ల కోటి, నిమ్మల స్వామి, టేకుమట్ల మండలం యూత్ అధ్యక్షుడు మమ్మద్ అక్రమ్, చేలకని రాకేష్ , జంగంపల్లి సారయ్య, బోనాల సతీష్ కుమార్, నేరెళ్ల సునీల్, బతుల రమేష్ లింగంపల్లి ప్రభాకర్ రావు, సముద్రాల మోడయ్య, కుక్కల చిన్న రాజయ్య, సమ్మయ్య, సాదా మహేందర్, జెట్టి రఘు, పెసర కొండ లక్ష్మణ్, తిప్పనవెన శ్రీకాంత్ మచ్చ రాజయ్య, దేవరాజు, చెరుకు రాజేందర్, బందెల శీను,నాణవేణి కుమార్, గిరవేన భాస్కర్, సొల్లేటి నరేష్, నాగరాజు, చేపూరు మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన.. జిల్లా కలెక్టర్ "ఇలా త్రిపాఠి"

నల్లగొండ జిల్లా/శాలిగౌరారం, జూలై 24, (వుదయం ప్రతినిధి):నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలపై డాక్టర్లను ఆరా తీశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు పట్ల డాక్టర్లు, వైద్య సిబ్బంది గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు అప్రమత్తమయ్యే విధంగా చేయాలని సూచన చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి, రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని ప్యాక్స్ సీఈఓ నిమ్మల ఆంజనేయులుకు తెలిపారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో మండల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు,ప్రధానమంత్రి ఆవాస్ యోజన,వనమహోత్సవంపై అధికారులతో చర్చించారు . ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వై అశోక్ రెడ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఏవో సౌమ్య శృతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు...

చంద్రుగొండ, జులై 24: (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలో గురువారం బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల బి ఆర్ ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిన చేసినారు ఈ కార్యక్రమం లొ మండల అధ్యక్షులు దారా బాబు ప్రధాన కార్యదర్శి సంగోండి రాఘవులు మాజీ వైస్ ఎం పి పి నరుకుల్ల సత్యనారాయణ గుంపిన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు సత్తి నాగేశ్వరావు భూపతి శ్రీను జిల్లా నాయకులు మేడ మోహనరావు భూపతి రమేష్ బడికల శ్రవణ్ కుమార్ బాద్వా ఉద్యమ నాయకులు గాదె లింగయ్య గుగులోత్ రమేష్ చాపలమడుగు రామరాజు నరుకుల్ల వాసు సుంకర రామారావు జంపుల రాంబాబు కళ్లెం వెంకటేశ్వర్లు మల్లెం వెంకటేశ్వర్లు హంజా కక్కెర్ల వెంకన్న పాండ్ల అంజనరావు కేలోత్ శ్రీను ఇస్లావత్ వీరన్న కొంద్రు రాజు యూత్ నాయకులు పోచం హనుమంతురావు మహమ్మద్ చోటు సయ్యద్ యాకుబ్ గద్దల విజయ్ పోతురాజు రాజా జానపటి భద్రం జానపాటి అనిల్ మంద అనిల్ యలమందల లక్ష్మణ్ యలమందల కిట్టు బీమ్ జా నాయక్ లావుద్యా బాలు తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్

నారాయణపేట టౌన్ జూలై 24(వుదయం ప్రతినిధి) విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం నారాయణపేట జిల్లా చిన్నజట్రం ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్ తదితర అంశాలపై తనిఖీ నిర్వహించారు. అనంతరం డిఎంహెచ్వో కార్యాలయాన్ని తనిఖీ చేసి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. జిల్లాలో వైద్య సేవలు నిరుపేదలకు అందేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో జిల్లాలో సిబ్బంది వివరాలు తెలియజేశారు. అనంతరం నారాయణపేట మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబరు 6లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల బేస్ మెంట్ లెవెల్ పనులను జిల్లా కలెక్టర్ తనకి నిర్వహించి నాణ్యతగా ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

భూపాలపల్లి జూలై 24(వుదయం ప్రతినిధి): కాబోయేముఖ్యమంత్రి ,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన స్థానిక బిఆర్ఎస్ నాయకులు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు మరియు మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ అన్న గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతు ఏదన్నా ఉన్నదంటే కేటీ రామన్నని, నిరంతరం పేద ప్రజల తరఫున పోరాటం చేసే రామన్నకు ఆ దేవుడు నిండు ఆరోగ్యంగా ఉండాలని, కాబోయే ముఖ్యమంత్రి కి,శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకటరావు, మాజీ సర్పంచులు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, దానవేణ రాములు, మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు, గడ్డం రాజు గౌడ్, కత్తి రాజు గౌడ్, మల్లారెడ్డి, గుడిమల్ల రమేష్, నరెడ్ల రాజు, యూత్ అధ్యక్షులు అనుముల శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేవునిరి కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేర్పాటి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ నెంబర్ రహీం, నాయకులు మహమ్మద్ తాజుద్దీన్, రాజేందర్, ఆకినపల్లి చిరంజీవి, శ్రీనివాస్ ,బండ రామస్వామి, భద్రయ్య, సాంబయ్య, మరియు కేటీఆర్ సేన , బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుల అభివృద్ధి,సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

–మాట నిలబెట్టుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి జులై 24(వుదయం విలేకరి): దివ్యాంగుల అభివృద్ధి,సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఇటీవలే ధర్మపురి మండలం జైన గ్రామానికి పర్యటనకు వెళ్ళిన సందర్భంగా కోడూరు నరేష్, కోడూరు సుధాకర్ అనే ఇద్దరు వికలాంగులు ట్రైసైకిల్స్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మంత్రిని కలిసి వివరించగా వెంటనే స్పందించి జిల్లా అధికారులతో మాట్లాడి రెండు ట్రైసైకిల్స్ ను మంజూరు చేయించి అట్టి ట్రైసైకిల్స్ను అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు గురువారం జైనలో సుధాకర్,నరేష్ లకు అట్టి ట్రైసైకిల్స్ ను మంత్రి అందజేసారు. మంత్రి సహా యాన్ని అందుకున్న నరేష్,సుధాకర్ తోపాటు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూవారం రోజుల క్రితం గ్రామ పర్యటనలో నరేష్,సుధాకర్ ట్రై సైకిళ్ల కోసం తనను అభ్యర్థిం చారని,వెంటనే స్పందించి వారికి అవసరమైన సాయం చేయాలని నిశ్చయించానని,ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం తానే స్వయంగా వారి నివాసానికి వెళ్లి ట్రై సైకిళ్లను అందజేసినట్లు పేర్కొన్నారు. ఒక్క మాట ఇచ్చి చేతల్లో పెట్టడమే నిజమైన ప్రజాసేవ అని వ్యాఖ్యా నించారు. అలాగే నిబంధనల ప్రకారం త్వరలోనే నరేష్,సుధాకర్ కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు సంఘ నబట్ల.దినేష్ సంఘ నరసింహులు,వేముల రాజేష్,చిలుముల.లక్ష్మణ్, చీపురు శెట్టి. రాజేష్, కుంట సుధాకర్, రంగు అశోక్, పలువురు కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు,ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట మండలంలో కలెక్టర్ పర్యటన, పాఠశాలల ఆకస్మిక తనిఖీ

కాసిపేట జులై 24 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లో గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మిక తనిఖీ చేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మోడల్ స్కూల్ ,కస్తూరిబా విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల వివిధ ఆశ్రమ పాఠశాలలల ను ఆకస్మిక తనిఖీ చేశారు ముందుగా ముత్యంపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో సీజనల్ వ్యాధుల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు పేషెంట్లకు అందించే చికిత్స గురించి ఆసుపత్రి లో అందుబాటులో ఉన్న సదుపాయాలు మొదలగు వాటి గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ముత్యంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మోడల్ స్కూల్ ను సందర్శించి పదవ తరగతి రెండు బ్యాచ్ ల విద్యార్థులకు పాఠాలు బోధించి విద్యార్థులతో ముచ్చటించారు పాఠశాల కు కిచెన్ షెడ్ అవసరం తెలుసుకొని మంజూరు చేశారు అనంతరం కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సందర్శించి అందులో గల మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకుని .వారికి టాయిలెట్ అవసరమని వివరించగా రెండు టాయిలెట్స్ మంజూరు చేస్తామని తెలిపారు మంజూరైనటువంటి డాక్యుమెంటరీ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి పనులను తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించి అందులో గల మౌలిక సదుపాయాలను పాఠాలు జరిగే విధానాన్ని పరిశీలించారు తదుపరి దేవాపూర్ లోని బాలికల ఆశ్రమ పాఠశాలకు చేరుకొని మంజూరైనటువంటి డైనింగ్ హాల్ ను సందర్శించి పద్ధతి ప్రకారం విద్యార్థులు ఉ పయోగించాలని సూచించారు. మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మల్కే పల్లి పాఠశాలను సందర్శించి టీచర్ల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాల మౌలిక సదుపాయాల గురించి అడగగా అక్కడి ఉపాధ్యాయులు అన్ని సదుపాయాలు కలవని ఎటువంటి ఇబ్బంది లేదని కలెక్టర్ కి తెలిపారు అనంతరం రేగులాగూడ ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడ మౌలిక సదుపాయాల గురించి వాకబు చేశారు. డ్రైనేజీ ఇంకుడు గుంత కొరకు కలెక్టర్ కి తెలియజేయగా వెంటనే మంజూరు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీ ఆదేశించారు. పాఠశాల సమస్యలు తెలుసుకొని మరమ్మతులు చేయాలని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు ఆయా పాఠశాలల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు వారి వెంట మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్ ఆశ్రమ పాఠశాల ప్రత్యేక అధికారి మైనార్టీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వరి మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ మండల పంచాయతీ అధికారి షేక్ సర్దార్ అలీ ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

జిల్లాలో భారీ వర్ష సూచనలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
- కూలీ పోయే ఇండ్లలో ఉండొద్దు
- విద్యుత్ స్తంభాలతో జాగ్రత్త వహించాలి

జగిత్యాల జూలై 23 (వుదయం ప్రతినిధి) ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల పరిధిలోని ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు భారీ వర్షాలు దృష్ట్యా ఎలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు భారీ వర్షాల దృష్ట్యా కడెం ప్రాజెక్టు నుండి గోదావరి నదిలోకి నీళ్లు వదిలే అవకాశం ఉన్నందున గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు నది పరివాహక ప్రాంతాల్లో కాలువలు చెరువుల ప్రాంతాల్లో పశువులను మేపడానికి ఎవరు వెళ్ళవద్దని సూచించారు జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు కూలీ పోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని కోరారు అదే విధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపు నీరు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పలు సూచనలు చేశారు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు కాలువలు నదులు రిజర్వాయర్లు చెరువుల వద్దకు వెళ్ళ వద్దని చెట్ల కింద పాడైన భవనాలు కింద శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండ వద్దు విద్యుత్ స్థంభాలు ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు ఎవ్వరు కూడా ఎట్టి పరిస్థితుల్లో కూడా చెరువులోకి నాలాలు వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలని సూచించారు వరద నీటికి చెరువులు కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరని కోరారు వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది కావున జాగ్రత్తగా నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి వర్షాలకు కల్వర్టు చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదని సూచించారు గోదావరి నది పరివాహ గ్రామ ప్రజలు పిల్లలు యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీయడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 నెంబర్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.

జాతీయ రహదారి 563 జగిత్యాల నుండి కరీంనగర్ వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలి...

- జాతీయ రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాసిన మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

జగిత్యాల జూలై 23 (వుదయం ప్రతినిధి): జాతీయ రహదారి 563 కోరకు జగిత్యాల జిల్లా పరిదిలోని 0 కిలో మీటర్ నుండి 26.3 కిలో మీటర్ వరకు కరీంనగర్ జిల్లా పరిది లోని 26.3 కిలో మీటర్ నుండి 59.353 కిలో మీటర్ వరకు నాలుగు లైన్ల రహదారి కొరకు కేంద్ర ప్రభుత్వం తేది 24 11 2021 న భారత ప్రభుత్వ రాజపత్రం (ద గెజిట్ ఆఫ్ ఇండియా) సీరియల్ నెంబర్ 4847(ఈ) జారీ చేసి భూసేకరణకు సంబందించి భూములు కోల్పోతున్న రైతుల వివరాలు వారు కోల్పోతున్న భూమి వివరాలను పొందు పరుస్తూ పత్రికా ప్రకటన చేయగా అందులో కొందరు రైతులు అభ్యంతరాలు తెలియచేయగా వాటిని సవరణ చేసి తిరిగి కేంద్ర ప్రభుత్వం మరొక రాజపత్రం (గెజిట్) నెంబర్ సీరియల్ నెంబర్ 5042 (ఈ) తేది 27 10 2022 న జారీ చేసి తిరిగి పూర్తి వివరాలతో మళ్ళీ పేపరు ప్రకటన చేయడం జరిగింది ఈ పేపర్ ప్రకటనలో రైతుల వివరాలు వారు కోల్పోతున్న భూముల వివరాలు పొందుపర్చి ఇవ్వడం జరిగింది కాని ఇప్పటి వరకు దాదాపు 2 సంవత్సరాల 9 నెలలు గడిచిన ఒక్క రైతు వద్ద భూసేకరణ చేయలేదు రైతుకు నష్ట పరిహారం కూడ అందించలేక పోయారు అత్యంత ప్రమాదకర రహదారు లలో ఒక్కటైన ఈ రహదారి పైన భూసేకరణ చేయకపోవడం చాల శోచనీయం నరేంద్రమోడీ మూడవ సారి ప్రదాన మంత్రి ఆయిన తరువాత అత్యంత ప్రమాదకర రహదారులను 100 రోజులలో మొదలు పెట్టాలని గుర్తించిన రహదారుల లో 563 రహదారి ఒక్కటి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసి దాదాపు 400 రోజులు అయిన ఇప్పటి వరకు భూసేకరణ అనేది ఆరంభమే కాలేదు ఈ రోడ్డు మీద నిత్యం ఒక యాక్సిడెంట్ తో నెత్తో రోడుతున్న పట్టించుకోని అధికారుల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి పెద్ద దిక్కులను కోల్పోయి మరి కొన్ని కుటుంబాలలో వికలాంగులుగా మారిన పరిస్థితి అయిన ఇప్పటి వరకు అదికారులు ఈ రోడ్డు విషయం సిరియస్ గా తీసుకోకపోవడం భాదాకరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చంద్రమండలంలో వాతావరణ పరిస్థితులు తెల్సుకొని అక్కడ జీవించడానికి నివసించడానికి కావాల్సిన వాటి గురించి ఆలోచిస్తూ చంద్ర మండలానికి దారి వేయాలన్న ఆలోచన చేస్తున్నారు కాని దురదృష్టం తెలంగాణ లోని అత్యంత ప్రమాదకర రహదారి అయిన 563 ని నిర్మించుకోకపోవడం ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ దాదాపు 45 కిమీ లు ఆయన పరిదిలో ఉండటం వల్ల వారికి కూడా గతంలో ఈ రోడ్డు గురించి లేఖ రాయడం జరిగింది ఇప్పటికైనా జాతీయ రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితీష్ గడ్కరి దీని పైన దృష్టి వహించి పూర్తి వివరాలు తీసుకుని వెనువెంటనే రోడ్డు నిర్మాణం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు జగిత్యాల పట్టణ 35 వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు ఈ రోడ్డుకు సంబందించి ఆర్ టి ఐ ద్వారా వివరాలు అడిగిన సందర్భంలో కరీంనగర్ జిల్లా ఆర్డిఓ సమాచారాన్ని పంపినారు కాని జగిత్యాల జిల్లా పరిదిలోని ఆర్డిఓ వివరాలు పంపక పోగా ప్రశ్న రూపంలో ఉంది అంటూ ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం అనేది అధికారుల నిర్లక్ష్యం కు అద్దం పడుతుంది నితిన్ గడ్కరీ ఇప్పటికైనా జగిత్యాల నుండి కరీంనగర్ వెళ్ళె రహదారి పైన నిత్యం కొన్ని వేల వాహనాలు నడుస్తుంటాయి ఈ రోడ్డులో బస్సు పోతే ప్రక్కన ఇంకొక బస్సు ఫ్రీ గా పోలేని పరిస్థితి కావున నిత్యం రద్దీగా ఉండే రహదారి పైన జాతీయ రోడ్డు రవాణా రవాణా శాఖ మంత్రి నితీష్ గడ్కరి దృష్టి పెట్టి ఇక్కడి ప్రజల ప్రాణాలను లెక్కలోకి తీసుకొని వెను వెంటనే భూసేకరణ పూర్తి చేసి రోడ్డు కొరకు టెండర్ పిలుస్తూ ప్రజలందరి కల అయిన ఈ రోడ్డును వెంటనే ప్రారంబించాలని జగిత్యాల నుండి కరీంనగర్ వరకు మద్యలో నివసించే కుటుంబ సభ్యుల పక్షాన నిత్యం ఈ రోడ్డు పైన ప్రయాణిస్తున్న ప్రజలందరి పక్షాన కోరుతున్నట్లు జగిత్యాల పట్టణ 35వ వార్డు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు.

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

- బిసి వెల్ఫేర్ జూనియర్ కళాశాల జగిత్యాలలో సైబర్ క్రైమ్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థిని లను అవగాహన కార్యక్రమం...

జగిత్యాల జూలై 23 (వుదయం ప్రతినిధి): జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బిసి వెల్ఫేర్ జూనియర్ కళాశాల జగిత్యాలలో సైబర్ క్రైమ్ టీమ్ పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఎస్ఐ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థినిలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒక వేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ జాబ్ ఫ్రాడ్ సైబర్ స్లేవరీ సైబర్ స్టాల్కింగ్ ఏపికే ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు అదే విధంగా వాట్స్అప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు అదే విదంగా మహిళలు హక్కులు రక్షణ కు షీ టీం ప్రత్యేకంగా పని చేస్తుందన్నారు విద్యార్థిని లను వేధింపులకు గురి.చేసిన ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో కళాశాలలో బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయల్ 100 కు కాల్ చేయాలన్నారు.

అదే విధంగా షీ టీం పని విధానం పొక్సో ఆక్ట్ ఈవిటిజింగ్ ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సైలు కృష్ణ దినేష్ కానిస్టేబుల్ రాజేందర్ పోలీస్ కళా బృందం సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం గడ్డమీద కాషాయ కమలం జెండా ఎగరేయాలి...

- భారతీయ జనతా యువమోర్చా నేత దొనికెళ నవీన్

మెట్ పల్లి జూలై 23 (వుదయం విలేఖరి): భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాల ఇబ్రహీంపట్నం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బాయ్ లింగరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇబ్రహీంపట్నం జెడ్పిటిసి మండల ప్రభరి ధనికుల నవీన్ విచ్చేసి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ధర్మం వైపు ముక్కు చెబుతుందని నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నుండి ఇస్తున్నారని బిజెపిలో కుటుంబ పాలన లేదని స్థానిక ఎన్నికలలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు పని చేయాలని దేశంలో ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి పాటుపడాలని దేశంలో ప్రతి పౌరుడు ఎదుగుదల బిజెపి లక్ష్యమని అది మనం నమ్మిన సనాతన ధర్మంతోనే సాధ్యమవుతుందని త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిజెపికి పొట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని నేటి నుండి బీజేపీ ప్రతి కార్యకర్తలకు ఆయుధంగా మారి స్థానిక ఎన్నికల్లో బిజెపి అంటే ఏంటో సత్తా చూపాలని రానున్న ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీటీసీ లో జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ డాక్టర్ వెంకట్ రెడ్డి ఎంపీటీసీ ప్రధారీలు ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ యాదవ్ రణధీర్ శ్రీధర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కంప శ్రీను అనిల్ వివిధ గ్రామాల భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

జయశంకర్ భూపాలపల్లి జులై 24(వుదయం ప్రతినిధి): ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ గ్రామాలలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత తెలిపారు గురువారం కాళేశ్వరం, బ్రాహ్మణపల్లి గ్రామాలలో కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ఐ.సి.టి.సి. కౌన్సిలర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తో కలిసి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు గ్రామాలలోని ప్రజలకు వైద్య పరీక్షల నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు అదే క్రమంలో పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండే విధంగా సీసనల్ వ్యాదులపై, డ్రైడే గురించి అవగాహన కల్పించటం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లోడాక్టర్ వినయ్, హెల్త్ అసిస్టెంట్ కడప రాజారామయ్య, పి హెచ్ ఎన్ నీరజ, హెల్త్ సూపర్ వైజర్ సమ్ము, ఐ సి టి సి కౌన్సిలర్ హరికృష్ణ, ఏ,ఎన్,యం,లు హేమలత, వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు.

ఇందిరమ్మ కాలనీ మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్ష సమావేశం

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జూలై 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ ఆర్డిఓ కార్యాలయంలో అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ మౌలిక సదుపాయాల కల్పన పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 వేల మంది నివాస సదుపాయం కోసమే అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ ప్రాజెక్ట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మౌలిక వసతుల కల్పన కోసం 34 కోట్లను మంజూరు చేయగా నీళ్లు నీళ్ల ట్యాంకులు డ్రైనేజీ సెప్టిక్ ట్యాంకులు కరెంటు స్తంభాలు మెయిన్ రోడ్డులు తదితర వసతుల కోసం పనులు చేయడం జరిగిందని 4520 ఇండ్ల కోసం అక్కడ నివసించే ప్రజలకు అత్యవసర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నేను అధికారులు నిత్యం కృషి చేస్తున్నామన్నారు విలీన ప్రాంతాలకు అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు ఇటీవల మంజూరు చేయడం జరిగిందని 20 కోట్ల నిధులతో మౌలిక సదుపాయాలైన హాస్పిటల్ స్కూల్స్ కమ్యూనిటీ హాల్ పోలీస్ స్టేషన్ బస్టాండ్ అంగన్వాడి కేంద్రం అర్బన్ హెల్త్ సెంటర్ పార్కులు ఓపెన్ జిమ్ ఇలా అనేక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు ఇందిరమ్మ కాలనీ అర్బన్ హౌసింగ్ కాలనికి అతి త్వరలోనే మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రాథమిక సదుపాయాల కల్పనకు అవసరమైన స్థలాన్ని అధికారులు గుర్తించాలని ప్రజలకు అనువైన స్థలంగా ఉండాలన్నారు సిడిఎంఏ ద్వారా అనుమతి రాగానే త్వరలోనే టెండర్లు కూడా పిలవడం జరుగుతుందని అధికారులు ఆదిశగా పనులు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసుధన్ పీడీ హౌసింగ్ ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ స్పందన తహసిల్దార్ రామ్మోహన్ డిఐ సర్వే విఠల్ డిఈ మిలింద్ ఏఈ లు అనిల్ శరన్ ఎస్ కె కన్సల్టెన్సీ రంగారెడ్డి రెవెన్యూ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలు...

- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ నేతలు...

కోరుట్ల జూలై 24 (వుదయం ప్రతినిధి): భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ సెక్టార్ దిక్సూచి రేపటి తెలంగాణ అభివృద్ధి ప్రదాత ఎల్లప్పుడూ పేద ప్రజల గురించి ఆలోచించే నాయకుడు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను యువకులను కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు మనం అతని గురించి ఎంత చెప్పుకున్న తక్కువే అతనే నిజమైన నాయకుడు మన తెలంగాణ డైనమిక్ లీడర్ కేటీఆర్ జన్మదిన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ వేడుకల్లో కోరుట్ల మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు ధరిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటి వెంకట్రావు మైనార్టీ అధ్యక్షులు ఫహీం మాజీ సర్పంచులు కేతిరెడ్డి భాస్కర్ వనతడుపుల అంజయ్య సందయ్య నరేష్ సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ లు ముజఫర్ అహ్మద్ పేర్ల సత్యం యువ నాయకులు రాజకుమార్ పొట్ట సురేందర్ గంగాధర్ అర్బజ్ గేల్ల శ్రీను విజయ్ శేఖర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు...

మెట్ పల్లి జూలై 23 (వుదయం విలేఖరి): మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు బోయిన్పల్లి చంద్రశేఖర రావు మాజీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒక మార్పు... అభివృద్ధికి మలుపు...

- మహిళా సంఘాల సభ్యులకి ఎరువు తయారీపై అవగాహన...
- మున్సిపల్ కమిషనర్ రవీందర్

కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు కోరుట్ల మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ విధానం గురించి తెలియజేశారు ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వకుంటే జరిగే అనర్థాలను వివరించారు డిఆర్సిసి (డ్రై రీసోర్స్ కలెక్షన్స్ సెంటర్) నీ సందర్శించారు ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలియజేస్తూ తడి చెత్త నుండి ఎరువుల తయారీ గురించి పొడి చెత్తను డిఆర్సిసి లో ఏ విధంగా వేరు చేస్తారు పొడి చెత్తను రీసైక్లింగ్ కు ఏ విధంగా పంపిస్తారు అనే విషయం పైన మున్సిపల్ కమిషనర్ రవీందర్ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ అకౌంటెంట్ ఆఫీసర్ శివ ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ టీఎంసి శ్రీరామ్ సిఓ లు సంధ్య గంగారాణి మెప్మా సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.